# 4

# బుధవారము, గురువారము మరియు శుక్రవారము

## మత్తయి 26:1-35; మార్కు 14:1-31; లూకా 22:1-38; యోహాను 13-17

*"తాను ఈ లోకమునుండి తండ్రియొద్దకు వెళ్లవలసిన గడియ వచ్చెనని యేసు పస్కా పండుగకు ముందే యెరిగినవాడై, లోకములోనున్న తనవారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను" (యోహాను 13:1).*

మంగళవారమున యుద్ధ వాతావరణంతో కూడిన వాదనలు ముగించబడిన తర్వాత, దేవుడు యేసునకు ఒక రోజు విశ్రాంతినిచ్చాడు. బుధవారమున ఆయన ఎక్కడ ఉన్నాడో, ఆయన ఎవరితో గడిపాడో, లేదా ఏమి చేసాడో మనకు తెలియదు. నిశ్శబ్దమే చుట్టుకుంటుంది! యేసు సద్దూకయ్యులపై అనుసరించిన విధమును బట్టి పరిసయ్యులు ఆనందించారు. కాని ఆయన వారిని నిశ్శబ్దపరచినప్పుడు వారి సంతోషము ఆయన పట్ల అసహ్యముగా మారింది. ఆయన శత్రువులు ఇలా కారణం వ్యక్తపరిచారు, "మనము ఆయనకు సమాధానము చెప్పలేము కనుక, మనం ఆయనను చంపాలి."

యేసు ఈ రోజు అలసట లేక విశ్రాంతిని కలిగి ఉన్నాడు, కాని యూదా చాలా పనులు కలిగి ఉన్నాడు. ఆయనను అప్పగించడం హఠాత్తుగా అనుకొన్నది కాదు – అది ఉద్దేశపూర్వకమైనది. యూదుల మహాసభ (Sanhedrin) కూడా తీరికలేకుండ ా, రహస్య సమావేశములో ఉంది. అపవాది, కూడా తీరికలేకుండా ఉన్నాడు. ఈ బుధవారము తుఫాను రాకముందుండే నిశ్శబ్దములాంటిది. ఈ రోజు యేసు దేవునితో ప్రార్థనలో గడిపియుంటాడని ఊహించలేవా?

### పస్కా కొరకు సిద్ధపడుట

మరలా ఇంకెప్పుడు నిద్రపోకుండునట్లు యేసు గురువారము ఉదయమున నిద్రలేచాడు. ఆ "సమయము" వచ్చింది. బుధవారపు ఉపశమనం (విశ్రాంతి) తర్వాత, యేసు తన సిలువ యాత్రను తిరిగి కొనసాగించాడు. జరగబోయేదానికంతటికి ఆయనే కారకుడైయున్నాడు. ఇతరులు వారే కారకులని అనుకున్నారు, కాని వారు కాదు. యేసు ప్రవేశపెట్టాడు మరియు ఆయనే సిలువను ప్రకటించాడు. ఆయన దృఢంగా నిర్ణయించుకొన్నాడు, కాని తొందరపడలేదు.

ఈ రోజు లక్ష్యం ఏమంటే, పస్కాకొరకు భోజనం సిద్ధంచేయడం (మత్తయి 26:17-19; మార్కు 14:12-16; లూకా 22:7-13). నీళ్లకుండ మోయుచున్న యొక మనుష్యుని కనుగొని ఆయన వెంబడివెళ్ళమని యేసు తన అపొస్తలులకు చెప్పాడు. యెరూషలేములో అతను ఒక్కడే ఈ పనిచేసేవాడు ఎందుకంటే అది "స్త్రీల యొక్క పని." యేసు చెప్పినట్టు అపొస్తలులు చేసారు మరియు సిద్ధపరచబడిన ఒక గదిని కనుగొన్నారు. ఇది ఎలాంటి ఆశ్చర్యమైన కార్యమో ఆలోచించండి! వారికి ఒక పెద్ద గది కావాలి. పస్కా భోజనము వారి సమూహము కొరకు. అప్పుడు యెరూషలేము అనేకమంది జనముతో నిండియుంది, ఖచ్చితంగా అక్కడ ఖాళీ గదులు దొరకవు. ఈ గది మాత్రము ఖాళీగా ఉండుటయే గాక, అది సిద్ధముగా ఉన్నది కూడా! ఇది ఎలాగు సాధ్యం? దేవుని యొక్క తీవ్రమైన శక్తివలన జరిగిన ముందు చూపు కలిగిన పనిని ఇక్కడ చూడవచ్చు! మన జీవితములలో కూడా దేవుడు అసాధ్యమైన కార్యములను సాధ్యము చేస్తాడు.

అపొస్తలులతో కలిసి ఈ పస్కా భుజించుటకు యేసు ఒక గాఢమైన ఆసక్తి కలిగియున్నాడు (లూకా 22:14-16). దీనికి అనేక కారణములు ఇవ్వవచ్చు: (1) ఆయన శ్రమలు పొందబోవుచున్నందువలన యేసు పస్కా భుజించుటకు తనకోరి-కను ప్రకటించాడు. అపొస్తలుల తోడు కోరుకొన్నాడు. (2) ఇంకా ముందుకెళ్ళితే, ఇదే దేవుని కుమారుని యొక్క చివరి పస్కా భోజనము. మోషే ధర్మశాస్త్రమును యేసు సిలువమీద మేకులతో కొట్టాడు (కొలస్సయులకు 2:14). దేవుడు ఏమి ఇచ్చాడో దానిని దేవుడే తీసివేశాడు. (3) ఇప్పుడు యేసే మనకు నిరంతరం పస్కా అయ్యున్నాడు (1 కొరింథీయులకు 5:7). (4) మేడ గదిలో పస్కా భోజనము చేయు సందర్భములో, యేసు రాత్రిభోజనమును ప్రవేశపెట్టాడు.

రెండు విషయాలు మన ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి: (1) లేఖనముల యొక్క అధికారము మరియు (2) యేసు యొక్క విధేయత. యేసు దేవుని ధర్మశాస్త్రమును ఆచరించారు! ఆయన ధర్మశాస్త్రము క్రింద జన్మించాడు, జీవించాడు మరియు మరణించాడు. మోషే ధర్మశాస్త్రమునకు ఆయన అక్షరానుసారంగా మరియు మంచి ఆత్మతో లోబడినాడు (మత్తయి 5:17-20), కాని ఆయన పరిసయ్యుల యొక్క మానవ సిద్ధాంతాలకు లోబడలేదు. *లేఖనముల యొక్క విలువను తక్కువ చేయకూడదు. అబద్ధబోధకులను మరియు అబద్ధ బోధను ప్రేమతో కూడిన ఆత్మతో ఎదిరించుడి.*

## తువాలుతో పరిచర్య

ఇప్పుడు మనము గురువారము రాత్రి, అనగా యూదుల శుక్రవారం ఆరంభమునకు వచ్చియున్నాము. యేసు మరణము పొందబోవుచున్నాడు, అపొస్తలులలో ఎవరు గొప్ప అనే వివాదములు జరుగుచున్నవి (లూకా 22:24-30). దీనిలో యూదా కూడా వీరితో కలిసి ఉన్నాడా? అతను మరియకు వ్యతిరేకముగా మరియు ఆమెచేత యేసు అభిషేకించబడే గౌరవమునకు వ్యతిరేకముగా ఉన్నాడు (యోహాను 12:1-8). అతను ఎలాంటి హృదయం కలిగియున్నాడో అతని ఆత్మ ప్రత్యక్షపరచింది.

ప్రతి సమూహము ఒక నాయకుడిని కలిగియుంటుంది. ఎవరో ఒకరు బాధ్యత కలిగియుండాలి. యేసు పేతురుకు, యాకోబుకు మరియు యోహానులను తన నాయకులుగా నియమించాడు. అపొస్తలుల మధ్య కోపము, ద్వేషము, లేదా అధికార పోరాటము జరుగుతున్నదా?

యేసును పట్టించే యూదా యొక్క నిర్ణయము ఆవేశంతో చేసిన తీర్మానం కాదు. వారు భోజనమునకు కూర్చున్న విధములోనే సమస్య మొదలై ఉండాలి, కాని సమస్య చాలా పెద్దది. "ఇది మీ మధ్యలేదా" అని అధికారపు విగ్రహారాధనకు వ్యతిరేకముగా వారికి బోధించినప్పుడు వారితో చెప్పాడు (మత్తయి 20:20-28; మార్కు 10:35-45). యాకోబు మరియు యోహను (వారి తల్లితో కలిసి)లు ప్రత్యేక స్థానముకొరకు మరియు అధికారము కొరకు మనవిచేసుకొన్నారు. అగ్ర పీఠముకొరకు జరిగిన తొక్కిసలాటను గూర్చి ఎక్కువే చెప్పాడు (చూడు మత్తయి 23:6-12; మార్కు 12:38-40; లూకా 20:45-47). ఈ రోజుల్లో కూడా గర్వముతో మరియు స్వార్థముతో కూడిన ఇలాంటి సమస్యలను కలిగియున్నాము. యేసు ప్రదర్శించిన వినయముతోకూడిన లక్షణమును అలవాటుచేసుకోవడం ద్వారా ఇలాంటి సమస్యలను మనము అధిగమించవచ్చును (ఫిలిప్పీయులకు 2:5-8).

యేసు వీటన్నిటినీ సహించుటకు ఆయన వీటిని ఎలా ఎదుర్కొన్నాడు? ఆయన అరుపు పెట్టలేదు, భయపెట్టలేదు, మొరుటుగా గద్దించలేదు. యేసు ఉన్న ఈ స్థలములలో మనము ఉండి ఉన్నటైతే, మనము దేవునికి ప్రార్థన యిలా చేసియుండేవారిమి, "మాకు క్రొత్త అపొస్తలులు కావాలి!" దానికి బదులు, నెమ్మదిగా, ఆయన బోధించాడు మరియు బోధించాడు! ఆయన ఒక తువాలు తీసుకొని మరియు వారి పాదములను తుడిచాడు (చూడు యోహాను 13:1-17). ఆ నిశ్శబ్దము మూగబోయింది. అది పేతురు యొక్క సోత్సాహోపన్యాసం వలన ధ్వంసం చేయబడింది: "నీవెన్నడును నా పాదములు కడగరాదు!" అన్నాడు. కఠినముగా, అయినా నమ్రతతో, యేసు పేతురును మాట్లాడకుండ చేసాడు. పాదములు కడగబడుటకంటె, పాదములు కడుగుటయే సులువైనది. దేవుని కుమారుడు ఒక తువాలుతో తన యొక్క సంఘమునకు పునాది వేయుటకు ప్రారంభించాడు. తనకు తానుగానే "సేవకుడు"గా ప్రకటించుకున్నాడు (లూకా 22:27 చూడు). యూదాతో కలిపి అక్కడ ఉన్న వారి అందరి పాదములను యేసు కడిగాడు. అనేకమైన హెచ్చరికలను గూర్చి అపొస్తలులకు మొదట చెప్పడం ప్రారంభించాడు, కాని వారు వాటిలో జయము పొందకుండా పోయారు.

## పట్టించువానిని గుర్తించుట

పస్కా భోజనము యొద్ద, అప్పగించెడు సమయము సమీపిస్తున్నదని ప్రకటించాడు. అప్పగించేవాడు యూదా అని మిగతా వారు అందరు బహుశా ఎరిగియంటారని మనము అనుకోవచ్చు, కాని అక్కడ విషయం అదికాదు. వారిలో ఒకడు ప్రభువును అప్పగించునని అపొస్తలులు నమ్మలేదు ... కాని అందరూ నేనైయున్నానేమోనని భయపడ్డారు (మత్తయి 26:21-25; మార్కు 14:18-21; లూకా 22:21-23; యోహాను

13:21-30). “అది నేనా?” (మత్తయి 26:25; NKJV) అని యూదా అడిగాడు. ఆయన “చిన్న ముక్కను” వారిలో ఎవరికి ఇచ్చునో అతనే ఆయనను అప్పగించువాడని అపొస్తలులుతో చెప్పాడు (యోహాను 13:26). ఆయన చిన్న రొట్టిముక్కను యూదాకు ఇచ్చినప్పుడు, ఆశ్చర్యంగా, మిగతా అపొస్తలులందరు దానినుండి బయటపడ్డారు. యేసునకు తెలుసని యూదాకు తెలుసు! (చూడు మత్తయి 26:25).

కొన్ని సంవత్సరములకు ముందు, “మరియు అది రాత్రియైయున్నది,” అను పాఠమును యోహాను 13:30ని ఆధారం చేసుకొని, రాయల్ లెమన్స్ అను అతను తన పాఠమునకు పేరుపెట్టి, అందులో, “చిన్న రొట్టి ముక్క తీసుకొన్న తర్వాత [యూదా] వెంటనే బయటకు వెళ్ళిపోయాడు; మరియు అది రాత్రియైయుండెను” అని చెప్పినాడు. దేవుడు వెలుగైయున్నాడు; పాపము చీకటియై ఉన్నది. యూదా చీకటికొరకు వెలుగును విడిచిపెట్టినాడు. యూదాలోనికి సాతాను ప్రవేశించడమనేది రహస్యమైనదికాదు లేదా అసాధారణమైనదికాదు. యూదా అపవాదిని ఆహ్వానించాడు మరియు అంగీకరించాడు. *చీకటికొరకు వెలుగును విడిచిపెట్టడం ఎంతటి బాధకరం!* యోహాను 13:34, 35లోని మాట చెప్పకముందే యూదా వెళ్ళిపోయాడు: “మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను. మీరు ఒకనియెడల ఒకడు ప్రేమగలవారైన యెడల దీని బట్టి మీరు నా శిష్యులని అందరును తెలిసికొందురనెను.” పాపం భయంకరమైన హాని కలుగజేయును. పాపంవలన నీవు దేనిని కోల్పోయినావో అనేది దుఃఖకరం. యూదా చాలా కోల్పోయాడు! తిరిగి లేచిన ప్రభువును అతడు చూడలేదు.

## ఆయన రాత్రి భోజనమును ప్రవేశపెట్టుట

యేసు యూదాను తొలగించిన తరువాత, ఆయన యొక్క జ్ఞాపకార్థమైన ప్రభువు రాత్రి భోజనము అని మనము పిలిచే దానిని ప్రవేశపెట్టాడు (మత్తయి 26:26-29; మార్కు 14:22-25; లూకా 22:17-20; 1 కొరింథీయులకు 11:23-26). యోహాను 6:48-58ను చదువుము. ఇది ప్రభు రాత్రి భోజనమును గూర్చి ఉద్దేశించినది కాదు, కాని సిద్ధాంతపరమైన సత్యం. రక్షింపబడుటకొరకు మనము క్రీస్తును భుజించవలెను – ఆయన జీవితము, బోధ, మరియు రక్షణ.

సమూహముగా కూడినప్పుడు ప్రభు రాత్రి భోజనము ప్రవేశపెట్టబడింది. ఆది సంఘము దానిలో పాలుపుచ్చుకొనుటకు కూడుకొన్నారు (అపొస్తలుల కార్యములు 20:7). క్రొత్త నిబంధన ఆరాధన దాని యొక్క సహజత్వం వలన మహిమపర్చబడింది – రొట్టె మరియు ఒక పాత్ర.

## చివరి వివరాలు

అపరిమితమైన ప్రభువు భక్తిని కలిగియున్నానని ఒట్టుపెట్టుకొన్న పేతురు వైపు యేసు తన దృష్టిని యిప్పుడు కేంద్రీకరించాడు. పేతురు ఆయనను ఎరుగనని మూడు సార్లు చెప్పునని పెద్ద సమూహాము ఎదుట యేసు చెప్పాడు. మత్తయి 26:33-35;

మార్కు 14:29, 30; యోహాను 13:36–38లను చదువుము. లూకా 22:31–34 ఎక్కువ వివరములు ఇస్తుంది. అపవాది పేతురును కోరుకున్నది, కాని పేతురు కొరకు యేసు ప్రార్థన చేసాడని చెప్పాడు. యూదా కొరకు కూడా సమానముగా యేసు ప్రార్థన చేసాడా? ఖచ్చితంగా, ఆయన చేసాడు. మన ప్రార్థనలన్ని మనము కోరుకొన్న మార్గములో జరిగించబడుటకు బదులివ్వబడవు.

"ప్రధాన యాజకునిలాంటి ప్రార్థనను" ప్రభువు ఎప్పుడు, ఎక్కడ, ఎలా చేసాడు అనే దాని గూర్చి కొద్దివరకే ఎరుగుదుము, నిజముగా అది యోహాను 17లోని "ప్రభువు యొక్క ప్రార్థన." ఈ ప్రార్థనే ఆయన చేసిన ప్రార్థనలలోకెల్లా పెద్ద ప్రార్థన! ఆయన తన అపొస్తులులకొరకు, తనకొరకు, మరియు మనకొరకు ప్రార్థన చేసాడు!

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*